నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

మహబూబ్‌నగర్ నారాయణపేట

సోమవారం 20 నవంబర్ 2023 MONDAY, NOVEMBER 20, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 16


### ఊర్లల్లో చర్చపెట్టి ఆలోచించి ఓట్లెయ్యాలె..

త్వరలో జరగబోయే ఎలక్షన్లలో ఎవరిని గెలిపించాలో ఆలోచన చేయాలె.. గ్రామాల్లోకి వెళ్లాక ప్రజల మధ్య చర్చ జరగాలె.. రాయేదో, రత్నమేదో, మంచేదో, చెడేదో గుర్తు పట్టాలె.. కుండను కొనాలంటే కూడా కొట్టి చూస్తాం.. కూరగాయలు కొంటే పుచ్చులు ఏరి మంచిదే కొంటాం.. మరి ఎమ్మెల్యేను ఎన్నుకునేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలె.. బీఆర్ఎస్ అభ్యర్థులు, మిగతా వారు పోటీలో నిలబడ్డారు.. వీరిలో ఎవరు గెలిస్తే ఏం చేస్తారో.. వారి ప్రవర్తన ఎలాంటిదో చూడాలె.. వారి వెనుక ఉన్న పార్టీల గురించి, వాటి చరిత్ర గురించి తెలుసుకోవాలె.. అప్పుడు ఓటేస్తేనే ప్రజలకు లాభం జరుగుతుంది..

– కేసీఆర్, ముఖ్యమంత్రి




# కాంగ్రెస్ వస్తే ఆగమైతం

- ఇందిరమ్మ రాజ్యంలో రక్తపాతాలు, ఆకలి చావులు
- మళ్లా వస్తే దళారీ, లంచాల రాజ్యమే..
- నాటి పాలకుల నిర్లక్ష్యంతోనే పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుల జిల్లాగా మారింది
- 3 గంటలతో కరెంట్‌తో నష్టం
- బీఆర్ఎస్ హయాంలో 24 గంటల విద్యుత్
- మంచిగ నడుస్తున్న తెలంగాణను కాపాడుకోవాలి
- ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్
- అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో సభలు గ్రాండ్ సక్సెస్

లోపలి పేజీల్లో..

'ఇందిరమ్మ రాజ్యం.. దరిద్రపు రాజ్యం.. రక్తపాతాలు.. ఆకలి చావులు.. మతకల్లోలాలు.. ఎన్‌కౌంటర్లు జరిగాయి.. వారి నిర్లక్ష్యంతోనే ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల గడ్డగా మారింది.. కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో 50 ఏండ్ల పాలనను గుర్తుకు తెచ్చుకోవాలె.. అలాంటి నేతలు మళ్లా అధికారంలోకి వస్తే దళారులు పుట్టుకొస్తారు.. లంచాలు పెరుగుతాయి.. అప్పడే వ్యవసాయానికి 3 గంటల కరెంట్ చాలంటారు.. 10 హెచ్‌పీ బోరు మోటర్లు పెట్టుకోవాలంటారు.. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామంటారు.. అలాంటి పార్టీని గెలిపిస్తే మళ్లా ఆగమాగమైతం.. మనకు అన్యాయం చేసిన హస్తం, బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలె.. మంచిగా నడుస్తున్న తెలంగాణను కాపాడుకోవాలె.. బీఆర్ఎస్ హయాంలో 24 గంటల కరెంట్ ఇస్తున్నాం'.. అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని శాంతినగర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్ అయ్యాయి.

*- మహబూబ్‌నగర్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి), నవంబర్ 19*



మాట్లాడుతున్న అసెంబ్లీ అభ్యర్థులు మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, విజయుడు

అలంపురం.. జనపురం

కొల్లాపురం.. కోలాహలం

కల్వకుర్తి.. జనహోరు

నాగర్‌కర్నూల్.. నీరాజనం



నాగర్‌కర్నూల్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా హాజరైన ప్రజానీకం



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటే..

- మోసం చేసే వారితో జాగ్రత్తగా ఉండాలి
- ప్రజల మధ్య ఉండే నేతకు మద్దతివ్వాలి
- మహానగరంగా మారిన మహబూబ్‌నగర్
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో ప్రచారం, బీఆర్ఎస్‌లో చేరికలు

11



ఉద్దాలను ఊరేగిస్తున్న భక్తులు

## నేత్రానందం.. ఉద్దాలోత్సవం

వివరాలు 4లో..

- గోవిందనామ స్మరణతో మార్మోగిన కాంచనగుహ
- లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు
- పూజలు చేసిన ఎమ్మెల్యే ఆల
- భక్తులతో కిటకిటలాడిన తేరుమైదానం